# 13 భిన్నాలు




రాములమ్మకు వయసు మీరుతుంది. ఆమెకు కొంత భూమి ఉంది. అందులో సమాన వైశాల్యము గల నాలుగు భాగాలున్నాయి. అందులో నుండి తాను ఒకటి ఉంచుకొని మిగిలిన మూడు భాగాలను తన ఇద్దరు పిల్లలకు సమానంగా పంచాలనుకుంది. ఒక్కొక్కరికి వచ్చే భాగం ఎంత?

ఒక్కొక్కరికి ఎన్ని పూర్తి భాగాలు వస్తాయి? ఎన్ని సగభాగాలు వస్తాయి? ఆలోచించండి.

రాములమ్మ తన భూమిని కింది విధంగా పంచింది.

ఆమె 3 భాగాల నుండి ఇద్దరి పిల్లలకు చెరొక భాగాన్ని ఇచ్చింది. తర్వాత మిగిలిన మూడవ భాగాన్ని రెండు సమాన భాగాలుగా చేసి చెరొకటి ఇచ్చింది.




కావున రాములమ్మ యొక్క ఇద్దరు పిల్లలలో ఒక్కొక్కరికి ఒకటిన్నర భాగం భూమి వచ్చింది.

$3 \div 2$ అనునది $\frac{3}{2}$ కు సమానం

దీనిని $\frac{3}{2} = 1 + \frac{1}{2}$ లేక $1\frac{1}{2}$ భాగంగా రాస్తాము.

మూడు భాగాల భూమిని ఇద్దరికి సమానంగా పంచినట్లైతే, ఒక్కొక్కరికి $1 + \frac{1}{2}$ లేక $1\frac{1}{2}$ భాగాలుగా భూమి వస్తుంది.


ఒకవేళ రాములమ్మ తన భూమిలో 5 సమాన భాగాలు కలిగి ఉంటే ఆమె తన ఇద్దరు పిల్లలకు సమానంగా పంచితే ఒక్కొక్కరికి వచ్చే భాగాలు ఎన్ని?



కావున 5 సమాన భాగాలను ఇద్దరికి పంచినట్లైతే ఒక్కొక్కరికి వచ్చే భూమి భాగాలు _______ లేక _______.

$\frac{5}{2}$ = _______ + _______ భాగాలు

ఒకవేళ రాములమ్మ తన భూమిలో 7 సమాన భాగాలను కలిగి ఉండి ఇద్దరి పిల్లలకు సమానంగా పంచితే.



కావున 7 భాగాలను ఇద్దరికి సమానంగా పంచినచో, ఒక్కొక్కరికి _______ లేక _______ భాగాలు వస్తాయి.

$\frac{7}{2}$ = _______ + _______ భాగాలు


SCERT, TELANGANA

వాల్య తన 5 సమాన భాగాలుగా ఉన్న భూమిని అతనికున్న నలుగురు పిల్లలకు సమానంగా పంచాలనుకున్నాడు. వాల్య 5 భాగాలను నలుగురికి ఏ విధంగా పంచగలడు.



(అ) నలుగురికి పంచినపుడు భూమి భాగాలలో ఒక్కొక్కరికి పూర్తిగా వచ్చే భాగాలు ఎన్ని?


(ఆ) ఒక్కొక్కరికి వచ్చే పావు భాగాలు ఎన్ని?



5 సమాన భూమి భాగాలను నలుగురికి సమానంగా పంచినపుడు ఒక్కొక్కరికి 1 పూర్తి మరియు ఒక పావు భూమి భాగాలు వస్తాయి.

$\frac{5}{4} = 1 + \frac{1}{4}$ లేక $1\frac{1}{4}$ భూమి భాగాలు.

(ఇ) ఒకవేళ వాల్య 9 సమాన భూమి భాగాలను కలిగి ఉండి నలుగురికి సమానంగా పంచినట్లయితే ఒక్కొక్కరికి ఎన్ని భాగాలు వస్తాయి?



9 సమానంగా గల భూమి భాగాలను నలుగురికి సమానంగా పంచినట్లైతే ఒక్కొక్కరికి __________ భూమి భాగాలుగా వస్తుంది.

$\frac{9}{4}$ = _______ + _______ లేక _______ భూమి భాగాలు

SCERT, TELANGANA




మనం $1\frac{1}{2}$ ను సంఖ్యారేఖపై చూపగలమా!

అవును! అది 1 మరియు 2ల మధ్య సంఖ్యా రేఖపై ఉంటుంది. ఎందుకనగా అది ఒకటి కంటే ఎక్కువ మరియు 2 కంటె తక్కువ.



$1\frac{1}{2}$ అనునది 1 కంటే $\frac{1}{2}$ ఎక్కువ. ఒకవేళ మనం 1, 2 లమధ్య ఖాళీ ప్రదేశంను 2 సమాన భాగాలుగా చేస్తే, అందులో ఒక భాగం $\frac{1}{2}$ కు సమానమవుతుంది. కావున $1\frac{1}{2}$ అనునది ఖచ్చితంగా 1, 2 ల మధ్య బిందువుపై ఉంటుంది.

మీరు $\frac{1}{2}$, $2\frac{1}{2}$ మరియు $3\frac{1}{2}$ లను సంఖ్యారేఖపై చూపండి.






$\frac{1}{2}$ అనునది 0 కన్న ఎక్కువ, 1 కంటె తక్కువ అని గుర్తుకు తెచ్చుకోండి.


అదే విధంగా $2\frac{1}{2} = 2 + \frac{1}{2}$ మరియు $3\frac{1}{2} = 3 + \frac{1}{2}$ అని కూడా గుర్తుంచుకోండి.

SCERT, TELANGANA

ఇప్పుడు $1\frac{1}{4}$ ను సంఖ్యారేఖపై చూపుదాం.




ఇప్పుడు మీరు పై సంఖ్యా రేఖ మీద $\frac{1}{4}$, $\frac{9}{4}$ మరియు $\frac{13}{4}$ లను చూపగలరు.

$\frac{1}{4}$ అనునది 0 కంటె ఎక్కువ 1 కంటె తక్కువని గుర్తుంచుకోండి. $\frac{9}{4}$ అనునది $2 + \frac{1}{4}$ మరియు $\frac{13}{4}$ అనునది $3 + \frac{1}{4}$ అని కూడా గుర్తుకు తెచ్చుకోండి.

SCERT, TELANGANA

**వస్తువుల యొక్క ధరల పట్టిక:**

షాపులో వివిధ వస్తువుల యొక్క ధరల సూచిక ఇవ్వబడింది.

| వస్తువు పేరు | ధర |
|---|---|
| బియ్యం | ₹ 30 కి.గ్రా.కు |
| గోధుమలు | ₹ 20 కి.గ్రా.కు |
| ఆవ నూనె | ₹ 120 లీ.కు |
| పసుపు | ₹ 160 కి.గ్రా.కు |
| ఉప్పు | ₹ 15 కి.గ్రా.కు |
| కందిపప్పు | ₹ 60 కి.గ్రా.కు |
| పంచదార | ₹ 32 కి.గ్రా.కు |

(అ) కౌముది కింది వస్తువులను కొన్నది. ఒక్కొక్కదానికి ఆమె ఎంత చెల్లించాల్సి ఉంటుంది? మొత్తం కౌముది కొన్న వస్తువుల ధర ఎంత?

(i) 2 కి.గ్రా. బియ్యం ____________

(ii) $\frac{1}{4}$ కి.గ్రా. పసుపు ____________

(iii) $\frac{1}{2}$ కి.గ్రా. కందిపప్పు ____________

(iv) $2 + \frac{1}{2}$ కి.గ్రా. గోధుమలు ____________

(v) $\frac{1}{2}$ లీ. ఆవ నూనె ____________

(vi) $1 + \frac{1}{2}$ కి.గ్రా. పంచదార ____________

(ఆ) ఇంకా కౌముది $\frac{1}{2}$ కి.గ్రా. టీ పొడిని ₹ 90 లకు కొన్నది. అయితే ఒక కి.గ్రా. టీ పొడి ధర ఎంత?

(ఇ) ఒకవేళ ₹ 40 లతో $\frac{1}{4}$ కి.గ్రా కారం పొడి తీసుకుంటే, ఒక కి.గ్రా. కారంపొడి ధర ఎంత?

**రేణు ఉపయోగించిన బట్ట ఎంత?**

రేణు వాళ్ల పాపకు ఒక గౌను, వాళ్ల బాబుకు ఒక షర్ట్ కుడుతుంది. దానికొరకు 1 మీటరు మంగళగిరి కాటన్ మరియు 1 మీటర్ పోచంపల్లి కాటన్ బట్ట కొన్నది. ఆమె మంగళగిరి కాటన్

బట్టలోని $\frac{3}{4}$ భాగం గౌను కుట్టించుటకు మరియు పోచంపల్లి కాటన్ బట్టలోని $\frac{1}{2}$ భాగం షర్టు (చొక్కా) కుట్టించుటకు ఉపయోగించింది.




(అ) మంగళగిరి కాటన్ బట్టలో నుండి ఎన్ని సెంటీ మీటర్ల బట్టను రేణు ఉపయోగించింది? ఎంత మిగిలింది? _______ _______


(ఆ) పోచంపల్లి కాటన్ బట్టలో నుండి ఎన్ని సెంటీ మీటర్ల బట్టను రేణు ఉపయోగించింది? ఎంత మిగిలింది? _______ _______

**పళ్లెముల సమతూకం**


కింద ఇవ్వబడిన బరువులలో ఏవి ఏ పళ్లెములను సమతూకం చేయగలవు?






**మంజు ఇంట్లో వంట నూనె ఎంత ఉంది?**




$\frac{1}{4}$ లీటరు $\frac{1}{2}$ లీటరు $\frac{3}{4}$ లీటరు




(అ) మంజు వాళ్ల వంట గదిలో ఎన్ని లీటర్ల వంట నూనె ఉంది? __________

**రొట్టెలను విభజిద్దాం:**

ఒక రొట్టెను ముగ్గురికి సమానంగా విభజించగా ఒక్కొక్కరికి ఎంత రొట్టె వస్తుంది?



ప్రతి ఒక్కరికి ఆ రొట్టెలోని మూడు సమాన భాగాలలో నుండి ఒక్కొక్క భాగం వస్తుంది. అంటే రొట్టెలో మూడవ వంతు వస్తుంది. లేదా $\frac{1}{3}$ రొట్టె వస్తుంది.


అదే విధంగా, ఒక రొట్టె ముక్కను 5 గురికి సమానంగా విభజించగా ఒక్కొక్కరికి ఆ 5 సమాన భాగాల నుండి ఒక్కొక్క భాగం అనగా రొట్టెలో ఐదవ వంతు లేదా $\frac{1}{5}$ రొట్టె వస్తుంది.

**ఇవి చేయండి**

1. ఒక రొట్టెను 6 గురికి సమానంగా విభజించగా ఒక్కొక్కరికి ఎంత రొట్టె వస్తుంది? పదాలలో మరియు సంఖ్య రూపంలో రాయండి.
2. ఒక రొట్టెను 8 గురికి సమానంగా విభజించగా ఒక్కొక్కరికి ఎంత రొట్టె వస్తుంది? పదాలలో మరియు సంఖ్య రూపంలో రాయండి.
3. ఒక రొట్టెను 10 గురికి సమానంగా విభజించగా ఒక్కొక్కరికి ఎంత రొట్టె వస్తుంది? పదాలలో మరియు సంఖ్య రూపంలో రాయండి.

SCERT, TELANGANA

**ఇప్పుడు ఈ 7 రొట్టెలను 3 గురికి సమానంగా విభజించండి. ఒక్కొక్కరికి ఎన్ని రొట్టెలు వస్తాయి?**



(అ) పూర్తి రొట్టెలు ఎన్ని ఉన్నాయి?

(ఆ) మూడవ వంతు భాగం గల రొట్టెలు ఎన్ని ఉన్నాయి?

**ఇవి చేయండి**

1. 11 ను 5 చే భాగించినప్పుడు ఏమి వస్తుంది?


2. 13 ను 6 చే భాగించినప్పుడు ఏమి వస్తుంది?

3. 9 ని 8 చే భాగించినప్పుడు ఏమి వస్తుంది?

4. 12 ను 5 చే భాగించినప్పుడు ఏమి వస్తుంది?

**ఇప్పుడు ఈ సంఖ్యలన్నింటినీ సంఖ్యారేఖపై గుర్తిద్దాం.**

ఈ సంఖ్యారేఖపై $\frac{1}{3}$ ను గుర్తించి మార్కు చేయండి.




ఈ సంఖ్యారేఖపై $\frac{1}{5}$ ను గుర్తించండి.




ఈ సంఖ్యారేఖపై $\frac{1}{6}$ ను గుర్తించండి.




ఈ సంఖ్యారేఖపై $\frac{1}{8}$ ను గుర్తించండి.




ఈ సంఖ్యారేఖపై $\frac{1}{10}$ ను గుర్తించండి.




**ఇవి చేయండి**

ఏది పెద్దది?

(అ) $\frac{1}{10}$ లేదా $\frac{1}{5}$ (ఆ) $\frac{1}{5}$ లేదా $\frac{1}{6}$ (ఇ) $\frac{1}{4}$ లేదా $\frac{1}{8}$


SCERT, TELANGANA

$\frac{1}{2}$, $\frac{1}{4}$, $\frac{2}{4}$, $\frac{3}{4}$, $1\frac{1}{2}$, $2\frac{1}{2}$, $1\frac{1}{4}$, $\frac{5}{2}$, $\frac{9}{4}$, $\frac{1}{8}$, $\frac{1}{10}$ మొదలగు సంఖ్యలన్నింటినీ సంఖ్యా రేఖపై చూపవచ్చు. ఇలాంటి సంఖ్యలను భిన్న సంఖ్యలు లేదా భిన్నాలు అంటాము. ఒక వస్తువు లేదా ఒక సమూహాన్ని లేదా సమూహాలను సమానభాగాలుగా విభజించినపుడు భాగాల సంఖ్యను తెలిపే సందర్భాలలో భిన్నాలను ఉపయోగిస్తాము. భిన్న సంఖ్యలో గీతకు కింది భాగంలో ఉన్న సంఖ్యను 'హారము' అంటాము. ఒక వస్తువు లేదా సమూహం లేదా సమూహాలు మొత్తం ఎన్ని సమాన భాగాలుగా విభజించబడినవో ఆ భాగాల సంఖ్యను 'హారము' సూచిస్తుంది. భిన్న సంఖ్యలో గీతకు పై భాగంలో నున్న సంఖ్యను 'లవము' అంటాము. మొత్తం సమాన భాగాలలో నుండి ఎన్ని భాగాలు తీసుకుంటున్నామో ఆ భాగాల సంఖ్యను 'లవము' సూచిస్తుంది.

**ప్రయత్నించండి**

1. కింది వాటిలో రంగువేసిన భాగాలకు భిన్నాలు రాయండి. వీటిలో ఏ భిన్నం అతి పెద్దది? ఏ భిన్నం అతి చిన్నది?

(అ) (ఆ) (ఇ) (ఈ) (ఉ) (ఊ)



2. ఏది పెద్దది?

(అ) $2\frac{1}{3}$ లేదా $2\frac{1}{5}$ (ఆ) $4\frac{1}{8}$ లేదా $4\frac{1}{4}$ (ఇ) $6\frac{1}{7}$ లేదా $6\frac{1}{9}$


(ఈ) $10\frac{1}{2}$ లేదా $10\frac{1}{4}$ (ఉ) $10\frac{1}{2}$ లేదా $11\frac{1}{2}$

SCERT, TELANGANA

### రూబిక్ క్యూబ్‌తో ఆడుకుందాం







(అ) నీలం రంగు భాగాన్ని భిన్నంగా రాయండి.


(ఆ) ఆకుపచ్చ రంగు భాగాన్ని భిన్నంగా రాయండి.

(ఇ) ఎరుపు రంగు భాగాన్ని భిన్నంగా రాయండి.

(ఈ) పసుపు రంగు భాగాన్ని భిన్నంగా రాయండి.

(ఉ) వీటిలో ఏ భిన్నం అతి పెద్దది? ఏ భిన్నం అతి చిన్నది?

### టాబ్లెట్ స్ట్రిప్‌లో ఎంత భాగం మిగిలింది?



(అ) రమ జ్వరం తగ్గడానికి మొదటి రోజు 3 టాబ్లెట్లను వేసుకుంది. టాబ్లెట్ స్ట్రిప్‌లో ఎంత భాగం ఆమె వేసుకుంది? ____________

ఎంత భాగం మిగిలింది? ____________


(ఆ) రెండవ రోజు రమ మరో 2 టాబ్లెట్లు వేసుకుంది.

ఇప్పుడు టాబ్లెట్ స్ట్రిప్‌లో ఎంత భాగం మిగిలింది? ____________

(ఇ) మూడవ రోజు ఆమె మరో టాబ్లెట్ వేసుకుంది. ఇప్పుడు ఆ టాబ్లెట్ స్ట్రిప్‌లో ఎంత భాగం మిగిలింది? ____________

(ఈ) టాబ్లెట్ స్ట్రిప్‌లో మిగిలిన భాగం పెద్దదా? రమ వేసుకున్న టాబ్లెట్ల భాగం పెద్దదా? ____________

### పూల మడులు



మంగళం తన పొలంలో పూల మొక్కలు పెంచుతాడు. దానికొరకు పొలాన్ని 9 సమాన భాగాలుగా విభజించాడు.

(అ) పొలంలో అత్యధిక భాగం ఏ రంగు పూలు పూస్తున్నాయి? మొత్తం పొలంలో అది ఎంత భాగం?

____________

(ఆ) ఎంత భాగం తెలుపు మరియు కాషాయం రంగు పూలు పూస్తున్నాయి? ఈ భాగం ఎరుపు రంగు పూలు పూచిన భాగం కంటె ఎక్కువా? ______

**ఎవరు ఎక్కువ దున్నారు?**


సోమ్లు, మంగ్యా, వాల్యాలకు సమాన వైశాల్యంగల భూములున్నాయి.

తమ తమ పొలాలను అందరూ 6 సమాన భాగాలు చేసినా అందరూ సమానంగా సాగు చేయడం లేదు.

కింది పటాలలో షేడ్ చేయబడిన భాగాలలో పొలాలు సాగు చేయబడుతున్నాయి.



సోమ్లు పొలం



మంగ్యా పొలం



వాల్యా పొలం

(అ) సోమ్లు తన భూమిలో ఎంత భాగాన్ని సాగు చేశాడు?

(ఆ) మంగ్యా తనకున్న భూమిలో సాగు చేసిన భాగమెంత?


(ఇ) వాల్యా తన భూమిలో ఎంత భాగాన్ని సాగుచేశాడు?

(ఈ) తమకున్న భూమిలో ఎవరు అత్యధిక భాగమును సాగుచేశారు?

(ఉ) తమకున్న భూమిలో అతి తక్కువ భాగమును సాగుచేసిందెవరు?

**ఇవి చేయండి**

కింది వృత్తాలలో రంగు వేయబడిన భాగాలకు సమానమైన భిన్నరూపాలను పటం కింద రాయండి.




పై భిన్నాలలో మిక్కిలి పెద్ద భిన్నం ________ మిక్కిలి చిన్న భిన్నం ________

SCERT, TELANGANA

**ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు**

కౌశిక్ ప్రతిరోజు ఉదయం 7 గంటలకు నిద్రలేస్తాడు. అతడు సాయంత్రం 7 గంటల వరకు ఏం చేస్తాడో కింది పటంలో యివ్వబడింది.




(అ) మొత్తం 12 గంటలలో ఎంత భాగాన్ని కౌశిక్ వ్యాయామానికి కేటాయిస్తాడు?


(ఆ) ఈ 12 గంటల సమయంలో ఎంత భాగం కౌశిక్ పాఠశాలలో గడుపుతాడు?

(ఇ) 12 గంటలలో ఎంత భాగాన్ని కౌశిక్ ఆడటానికి మరియు ఇంటిపని చేయడానికి వినియోగిస్తాడు?


**ఇవి చేయండి**

1. పటాలలో రంగు వేయబడిన భాగమెంత?


(అ)




(ఆ)



(ఇ)




(ఈ)




2. కింద టాన్‌గ్రాంలలో రంగు వేయబడిన భాగమెంత?

(అ)




(ఆ)



**ఒకే రకంగా కనిపించే భిన్నాలు:**

షేడ్ చేయబడిన భాగమెంత?



పై పటములు పరిశీలించడం ద్వారా మీరు $\frac{1}{2} = \frac{2}{4} = \frac{3}{6} = \frac{4}{8}$ లు సమానమని భావించగలరా?

SCERT, TELANGANA

## కృత్య ము

ఒక కాగితాన్ని తీసుకోండి. దానిని సగానికి మడవండి. ఒక సగానికి రంగు వేయండి. సగానికి మడచిన కాగితాన్ని మరొకసారి సగానికి మడిచి తరువాత మడతలు విప్పండి. కాగితం మొత్తం ఎన్ని మడతలుగా విభజించబడింది? రంగు వేయబడిన భాగం ఎంత?

$\frac{1}{2} = \frac{2}{4}$ అవుతుందా?


ఇప్పుడు ఆ కాగితాన్ని 6 మడతలు చేయండి. మొత్తం ఎన్ని మడతలుగా విభజించబడింది? రంగు వేయబడిన భాగం ఎంత?

అదే విధంగా మీ స్నేహితుడు కాగితాన్ని 8 మడతలుగా చేస్తే?


## అభ్యాసం

1. కింద ఇవ్వబడిన పటాలు సమానభాగాలుగా చేయబడ్డాయి. ప్రతి పటంలో రంగు వేయబడిన భాగం ఎంత?


(అ)




(ఆ)



(ఇ)




(ఈ)



SCERT, TELANGANA


2. పటం కింద సూచించబడిన భిన్నానికి పటంలో రంగు వేయండి.

(అ)




$\frac{4}{9}$

(ఆ)




$\frac{3}{5}$

(ఇ)



$\frac{5}{6}$

(ఈ)



$\frac{8}{8}$

3. గోవింద్ 12 కి.గ్రా. ఆలుగడ్డలు కొన్నాడు. వాటిలో $\frac{2}{3}$ భాగం పెద్దవి మరియు $\frac{1}{3}$ భాగం ఆలుగడ్డలు చిన్నవి. ఐతే ఎన్ని కి.గ్రా. ఆలుగడ్డలు పెద్దవి?

4. ఉస్మాన్ పాఠశాల నుండి ఇంటికి గల దూరాన్ని $\frac{7}{10}$ భాగాన్ని సైకిల్‌పై వెళ్తాడు. మిగిలిన భాగము నడిచి వెళ్తాడు. అతడు ఎంత భాగాన్ని నడిచివెళతాడు?

5. ఒక రోజులో 24 గంటలు. రవి అందులో $\frac{1}{3}$ భాగం నిద్రపోతాడు. $\frac{1}{2}$ భాగాన్ని చదవడానికి, ఇతర పనులు చేయడానికి మరియు $\frac{1}{6}$ భాగాన్ని ఆటలాడుటకు కేటాయిస్తాడు. ఈ విధంగా రవి మొత్తం 24 గంటలలో దేనికి ఎన్ని గంటలు కేటాయిస్తాడు?

6. చెవి రింగుల బరువు 32 గ్రాములుంటుంది. దాని బరువులో $\frac{7}{8}$ భాగం వెండి ఉంటే, ఆ చెవి రింగులలో వెండి ఎన్ని గ్రాములుంటుంది?

SCERT, TELANGANA

7. ఒక తరగతిలో 32 మంది విద్యార్థులున్నారు. వారిలో $\frac{3}{4}$ మంది బాలురు. ఆ తరగతిలో బాలుర సంఖ్య ఎంత?

8. రాధ ఒక పుస్తకంలో $\frac{1}{6}$ భాగాన్ని ఉదయం, $\frac{3}{6}$ భాగాన్ని సాయంత్రం చదివింది. ఆమె పుస్తకంలో చదివిన భాగమెంతో భిన్నరూపంలో రాయండి.

9. జాన్ తన వద్ద ఉన్న 'కేక్'లో $\frac{2}{5}$ భాగం స్నేహితులకు పంచాడు. ఇంకా అతని వద్ద ఎంత భాగం మిగిలింది?

10. అబ్దుల్లా ఒక చెట్టులో $\frac{3}{4}$ భాగాన్ని ఎక్కాడు. ఇంకా ఎక్కవలసిన చెట్టు భాగమెంత?

11. జాన్ మార్కెట్ నుండి 12 ఆపిలు పండ్లను తెచ్చాడు. అందులో $\frac{5}{12}$ భాగం ఆపిల్ పండ్లను అతను ఇంటిలోని వాళ్ళు తిన్నారు. $\frac{3}{12}$ భాగం పండ్లు చెడిపోయినాయి. ఇంకా మిగిలిన ఆపిలు పండ్లు ఎన్ని? దానిని భిన్న రూపంలో రాయండి.

12. ఒక చాక్లెట్‌లో $\frac{2}{5}$ భాగం మోహన్‌కు, $\frac{3}{5}$ భాగం రేణుకకు వచ్చింది. ఎవరికి ఎక్కువ చాక్లెట్ వచ్చింది?

13. హరి తన పాకెట్ మనీలో ఆదివారం రోజు $\frac{3}{4}$ భాగాన్ని, సోమవారం రోజు $\frac{1}{4}$ భాగాన్ని ఖర్చుచేశాడు. ఏరోజున హరి ఎక్కువ డబ్బు ఖర్చు చేశాడు?

14. ఆశిష్ తన హోంవర్కులో $\frac{7}{12}$ భాగాన్ని శనివారం రోజున, $\frac{3}{12}$ భాగాన్ని ఆదివారం రోజున చేశాడు.

    (అ) రెండు రోజులలో కలిపి ఆశిష్ చేసిన హోంవర్కు భాగమెంత?

    (ఆ) ఇంకనూ మిగిలిన హోంవర్కు భాగమెంత?

15. ఒక గులాబి మొక్కకు 15 గులాబీ పూలున్నవి. అందులో నుండి వాణి తన గది అలంకరణకోసం $\frac{1}{5}$ భాగం పూలను కోసి తీసుకుంది. ఆమె తీసుకున్న గులాబి పూలెన్ని?

16. రాము $\frac{3}{4}$ కి.గ్రా. ఆపిలు పండ్లను కొన్నాడు. అతడు $\frac{1}{4}$ కి.గ్రా. ఆపిళ్లను తమ్ముడికి ఇచ్చాడు. ఇంకా మిగిలిన ఆపిలు పండ్ల భాగం ఎంత?